


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 19 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7


### ఇందిరమ్మా రాజ్యాం కోసం అందరూ కలిసి రావాలి

### ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హాయంలోనే

### సీఎల్పీనేత బట్టి విక్రమార్క



# పేదోళ్ల వెంట ఉండేదే కాంగ్రెస్ పార్టీనే

పెద్దపల్లి, ఏప్రిల్18(మనం ప్రతినిధి): పేద ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్‌పార్టీయేనని సీఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క అన్నారు. హాత్‌సే హాత్‌జోడో ఫీపుల్స్ మార్చు పాదయాత్రలో భాగంగా మంగళవారం పెద్దపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలిలో రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం కడుతున్న ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాధించినవేనని అన్నారు. గొప్పలు చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్కనీరు రావడంలేదని ఆరోపించారు. అనేక పథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలతో ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. ఎవరిని కదిలించిన ఆవినీతి అక్రమాల మాటే ఎత్తుతున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మండలాలు, గ్రామాలు పర్యటిస్తున్నప్పుడు అక్కడ ఉన్న ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతి అక్రమాలను



కోకోల్లలుగా చె బుతున్నారని వాటిని అంతమెందించేందుకు ఇందిరమ్మా రాజ్యాం తీసుక రావాలన్నారు. అందుకోసం ప్రతి క్క రూ కాంగ్రెస్‌పార్టీ వెం ట నడుస్తూ చేతులో చెయ్యివేసి కాంగ్రెస్ కు వెన్నుదన్నుగా నిలువాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రాగానే పేదప్రజలకు రూ.500లకే గ్యాస్‌సిలిండర్ ఇస్తామని, రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నా రు. ఈపాదయాత్ర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజ యరమణారావు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గద్దర్, ఈర్ల కొము రయ్య, సారయ్యగౌడ్, శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 18 (మనంన్యూస్) ఈవిఎం గోడౌన్ వద్ద గారడ్స్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ భధ్రపరచు గోడౌన్ ను రెవిన్యూ శాఖ ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి అయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎంల రక్షణ, భధ్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీస్తూ ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ఎలక్షన్ తహసీన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి బండరమణా రెడ్డి, సిపిఐ యం పార్టీ ప్రతినిధి మిట్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ కసిరెడ్డి సురేందర్ రెడ్డి,టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు అగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ అసత్య అరోపణలు

### రామగుండాన్ని బొందలగడ్డగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఏప్రిల్ 18 (మనం న్యూస్):- తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య అరోపణలు చేస్తు రాబోయే ఎన్నికల్లో కనీసం డిపాజిట్ నైనా దక్కించుకోవాలని కాంగ్రెస్ పాదయాత్రలు మొదలుపెట్టిందని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60యేండ్ల కాలం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. శ్రీపాద ప్రాజెక్టుతో ఒరిగిందేమీ లేదన్నారు. కాలువల్లో,చెరువుల్లో నీళ్లులేక తెలంగాణ నేల నెర్రెలు వాసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు సాగునీరందుతూ తెలంగాణ ప్రాంతమంతా సస్యశ్యామలంగా వర్ధిల్లుతోందని అన్నారు. చంపిన వాళ్ళే సంతాప సభ పెట్టినట్లుగా తమ పాలనలో తెలంగాణను సర్వనాశనం చేసినవాళ్లే ఇపుడు అభివృద్ధి గురించి ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు ఎటువంటి విజన్ లేదని,ప్రజా సంక్షేమం అవసరం లేదని, కేవలం అధికారం,పదవుల కోసమే పాదయాత్రను నిర్వహిస్తుందన్నారు.ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో రైతుల నుండి వ్యవసాయ భూములను తీసుకొని,మార్కెట్ విలువకు తగిన ధర చెల్లించలేదన్నారు. ఎ-పవర్ హౌస్ మూసివేతకు,బి-పవర్ హౌస్ మూసివేసే పరిస్థితికి మీరు కారణం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి సంస్థలో 9 ఓసిపిలు ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం రామగుండంలో ఓసిపి-4 మూసివేయడం మూలంగానే, దానికి బదులుగా ఓసిపి-5 ప్రారంభమైందని అన్నారు. రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా చేసిన ఘనత కాంగ్రెస్ ది కాదా అని ఆయన ప్రశ్నించారు. స్పిన్నింగ్,వీవింగ్ మిల్లుల గొంతు కోసి బొందపెట్టి, కాందిశీకుల ఆకలి చావులకు, ఆత్మహత్యలకు కారణమైన చరిత్ర మీది కాదా అని అన్నారు. రామగుండం అభివృద్ధి కోసం,సంక్షేమం కోసం పాదయాత్ర చేసే నైతిక హక్కు వారికి లేదన్నారు. 15 ఏళ్ల పాటు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకున్నది కాంగ్రెస్సేనన్నారు. రాజకీయ అత్యవసర పరిస్థితికి యాత్ర చేస్తున్నారని ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణిలో లక్ష 20వేల మంది కార్మికుల సంఖ్య 60 వేలకు పడిపోవడానికి కారణం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించి, కార్మికుల ఉద్యోగాలను కాపాడుతున్నారన్నారు. తెలంగాణలో కరెంటు కోతలు లేకుండా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి సంక్షేమ మార్గంలో తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలు ఎప్పుడూ అండ దండగా నిలుస్తారని ఆయన తెలిపారు. అసత్యపు ప్రచారాలు చేస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, మేకల సదానందం, రమణారెడ్డి, బాల రాజ్ కుమార్, కల్వచర్ల కృష్ణవేణి,నాయకులు తోడేటి శంకర్ గౌడ్, అచ్చ వేణు, నడిపెల్లి మురళీధర్ రావు, జేవి రాజు, కలువల సంజీవ్ పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల , ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ):కరీంనగర్ మాజీ ఎంపి జువ్వాడి చొక్కారావు పెద్ద కూతురు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక తల్లి చెన్నాడి విజయ అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆమె అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట జగిత్యాల ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, బోయినిపెల్లి ప్రశాంత్ రావు, తదితరులున్నారు.

## గాయత్రి పూర్వ విద్యార్థుల జాబ్‌మేళా

### గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్



పెద్దపల్లి, ఏప్రిల్ 18 (మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ఈనెల 20వ తేది గురువారం ఉదయం 9.30గంటలకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీలు విప్రో,హెచ్ఆర్‌హెచ్ నెక్స్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, అపోలో ఫార్మసీ, టీఎస్‌వి ఇంజనీరింగ్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాలలో చదివే తృతీయ సంవత్సరం బీఎస్సీ బీకాం విద్యార్థులు మరియు గాయత్రిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొనవచ్చునని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఆపక్రటనలో తెలిపారు. పూర్తి వివరాల కొరకు 8309594634,9533166174గల నెంబర్లకు పోన్ చేసి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

## ఉపాదిహామి పనులలో జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉంది

### ఉపాధి హామీ పనులలో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్18( మనంన్యూస్): జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధిహామి పనులలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ హరితహారం, నర్సరీల నిర్వహణ పెంపకం పై ఎంపిడిఓలు, పంచాయితి అధికారులు, ఇతర అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామి పథకం పనులలో ఎక్కువమంది కూలీలు పనులకు హజరయ్యేలా చూడాలని, గుడ్ గవర్నెన్స్ లో బాగంగా గ్రామపంచాయితీలలో రికార్డుల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని మరియు పనిప్రదేశాలలో వర్క్ సైట్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయితి సెక్రటరీలు ఎప్పటికప్పుడు జాబ్ కార్డులను అప్ డేట్ చేయాలని, మండలస్థాయిలో వర్క్ షాప్ల ను నిర్వహిస్తు మోడల్ గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఈజిఎస్, తెలంగాణ హరితహారం కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభకనబరిచిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలను జారిచేయడంతో పాటు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జట్పి సిఈఓ ప్రియాంక, డిఆర్డిఓ శ్రీలతారెడ్డి, యంపిడిఓలు, పిఓ లు, యంపిఓలు, ఎపిఓ లు, ఈసిలు, జేఈలు, టిఎలు, సిఓలు మరియ ఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన సుడా చైర్మన్



మానకొండూరు, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో నిర్వహిస్తోన్న కంటి వెలుగు శిబిరాన్ని సుడా చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. కంటి పరీక్షలు నిర్వహించుకునేందుకు శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ బొట్ల కిషన్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పడకంటి వీరేశం, ఎస్ఎమ్‌సి చైర్మన్ పురం అనిల్, బీఆర్‌వి స్వి మండల అధ్యక్షులు రాయికంటి కిరణ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, రాచర్ల రామస్వామి,అట్లగట్టయ్య,అరెల్లి గోపాల్, వైద్య బృందం పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు స్నేహ భావాన్ని పెంపొదిస్తాయి

### ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డి



ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః రంజాన్ మాసంలో ప్రతి ఏటా నిర్వహించే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహ భావాన్ని పెంపొదిస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార మాధవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, ఈ సందర్భంగా హిందూ ముస్లింలు కలిసి నిర్వహించుకునే ఇఫ్తార్ విందులు మత సామరస్యాన్ని చాటుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ముస్లిం పెద్దలు లాల్ మహమ్మద్, రఫీఖాన్, ముస్తఫాఖాన్, అక్బర్‌ఖాన్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సింగిల్ విండో వైస్ చైర్మన్లు, ఉప సర్పంచులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్ పనితీరు బేస్

### కరీంనగర్ సిపి సుబ్బారాయుడు



శంకరపట్నం,ఏప్రిల్18(మనం న్యూస్): కేశవపట్నం పోలీస్ స్టేషన్ పనితీరు సంతృప్తిగా ఉందన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను మంగళవారం అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిపిమాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పనితీరు బాగుందని పోలీసులు ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ ను పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు . అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

చిగురుమామిడి ,ఏప్రిల్ 18( మనం న్యూస్): చిగురుమామిడి మండలంలోని కొండాపూర్, చిగురుమామిడి, లంబాడిపల్లి గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూచిగురుమామిడి మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం క్వింటాలకు రూ. 2060/- మద్దతు ధర పొందాలని,రైతులు విక్రయించిన వరి ధాన్యాన్ని వారం రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. దళారులు నమ్మి మోసపోవద్దని రైతు శ్రేయస్సు కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. అనంతరం కొండాపూర్ గ్రామంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, కొండాపూర్ సర్పంచ్ పెద్దపల్లి భవాని అరుణ్ కుమార్ ,వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి బాధ్యతలు పెనుకుల తిరుపతి, ఏపీఎం మట్టెల సంపతి, డీసీఎంఎస్ మండల చైర్మన్ కూన మహేందర్, నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిగురు మామిడి అంజయ్య టిఆర్ఎస్,గ్రామ అధ్యక్షులు ఆక వరం శివప్రసాద్ సాంబారి కొమరయ్య, బెజ్జంకి రాంబాబు తదితరులు పేర్కొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకులు



రాయికల్ ఏప్రిల్ 18( మనంన్యూస్): రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన అంగోత్ లక్ష్మణ్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా దేశానికి వలస వెళ్లగా శనివారం రోజు జరిగిన రోడ్ ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. వారి వెంట గ్రామ అధ్యక్షులు ముడపెల్లి భూమయ్య,ఎస్టి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి ,పరశురామ్, శ్రీధర్,మధు రవి ,ఉపాధ్యక్షులు వాకిటి సదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంగోతు ,దశరథ్ కార్యదర్శి కండ పెళ్లి ఈశ్వర్ బీజేవైఎం గ్రామ అధ్యక్షులు రంజిత్, ఉపాధ్యక్షులు సాయి ప్రధాన కార్యదర్శి ,లక్కం వినయ్ కార్యదర్శి జోగిని పెల్లి శ్యామ్ రాజు ,అనిల్,లవకుమర్, తదితరులు ఉన్నారు.

## షాదిముభారక్ చెక్కును అందజేసిన చేసిన జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి



శంకరపట్నం ఏప్రిల్18( మనం న్యూస్): శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షాహీన్ కు షాదిముభారక్ పథకం ద్వారా మంజూరి అయిన 1లక్ష 116 రూపాయల చెక్కును జెడ్పీటీసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, కరీంపేట ఎంపిటీసి గాండ్ల తిరుపతి, జూనియర్ సహాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వండర్ బుక్ అఫ్ రికార్డ్ సొంతం చేసుకున్న ఊటూరి అశోక్ బాబు దంపతులు

జగిత్యాల ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని సహస్ర లింగాల దేవాలయంలో మంగళవారం మాస శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వుటూరి అశోక్ బాబు-రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో సహస్ర లింగాల దాతలు, వేలమంది ఏక కాలంలో అన్నపూజ చేసినందుకు వండర్ బుక్ అఫ్ రికార్డ్ అవార్డు సొంతం చేసుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు సహస్ర లింగాలకు మంగళవారం ఏకకాలంలో అన్నపూజ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి సహస్రలింగాల దేవాలయం చేరుకుని, సహస్ర లింగాల దాతలు ఏక సమయంలో అన్న పూజా కార్యక్రమం చేయగా ఈ విషయం గుర్తించిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కోఆర్డినేటర్ ఏ.గంగాధర్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును అశోక్ బాబు రమాదేవి దంపతులకు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అశోక్ బాబు దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహస్ర లింగాల దేవాలయం ఫౌండర్ నలుమాసు గంగాధర్ ,ఆలయ ట్రస్టు సభ్యులు వూటురి ప్రభాకర్, దయాకర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

### జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి

సిరిసిల్ల,ఏప్రిల్18 (మనం న్యూస్): సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కషి చేస్తుందని జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పి చైర్మన్ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేదలు పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు సిఎం కెసిఆర్ దుస్తులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పండుగలను సంతోషంగా చేసుకోవాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ద్వారా సాయం చేస్తూ అదుకొంటున్నారని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలను అందిస్తూ వారి అభివృద్ధికిపాటుపడుతుందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం టిఆర్ఏస్ ప్రభుత్వ మేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని మతాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమానంగా గౌరవిస్తున్నారని తెలిపారు. అనంతరం నిరుపేద ముస్లింలకు అందిస్తున్న రంజాన్ తో(గిఫ్ట్ )ప్యాక్ లను లబ్ధిదారులకు జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందా కళ చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, కౌన్సిలర్ చందన, జిల్లా మైనారిటీ అధికారి సర్వర్మియా, తహశీల్దార్ విజయ్, ముస్లిం సోదరి సోదరులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్‌కు చెప్పి మాకు ఉద్యోగాలు ఇప్పించాలి

### ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్ల వినతి

### సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హామీ

హుజురాబాద్, ఏప్రిల్ 18 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ దృష్టికి మా సమస్యను తీసుకొని వెళ్లి ఉద్యోగాలు ఇప్పించేలా కృషి చేయాలని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్లు వినతిపత్రం అందజేశారు.

బుధవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీఎస్సీ 98 క్వాలిఫై టీచర్ల సంఘం నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డీఎస్సీ ప్రకటించగా అందులో క్వాలిఫై అయిన వారికి ఉద్యోగాలు అప్పటి ప్రభుత్వం అధికారులు ఇవ్వకుండా నాన్ లోకల్ వారికి ఉద్యోగాలు ఇచ్చారని దానివల్ల చాలామంది లోకల్ నిరుద్యోగులు నష్టపోయారని ఈ విషయంపై కోర్టుకు వెళ్లగా కోర్టు సైతం క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని తీర్పునిచ్చిందని అన్నారు. ఈ విషయమై అప్పటి ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డిలకు విన్నవించినప్పటికీ వారు స్పందించలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండ పర్యటన సందర్భంగా ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఇంట్లో బస చేసినప్పుడు క్వాలిఫై టీచర్లకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని ప్రగతి భవన్ కు పిలిపించుకొని తమ సమస్యలు సీఎం కేసీఆర్ సావధానంగా విన్నారని అన్నారు. కాగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రాలోని డీఎస్సీ 98 క్వాలిఫై టీచర్లకు ఉద్యోగాలు ఇస్తూ జీవో జారీ చేసిందని ఎంటీఎస్ పద్ధతి కింద అక్కడి క్వాలిఫై టీచర్లకు ఉద్యోగ అవకాశం కల్పించిందని అన్నారు.



డీఎస్సీ 98 లో నాన్ లోకల్ వారు ఎక్కువగా ఉద్యోగాలు పొందడం వల్ల తెలంగాణ జిల్లాల్లోని అప్పటి నిరుద్యోగులు నష్టపోగా తెలంగాణ డీఎస్సీ 98 క్వాలిఫై టీచర్లు పోరాటం చేస్తే ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వం వారికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చిందని అన్నారు. కాగా తమ సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తమకు ఉద్యోగాలు పెంచాలని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి వివరించారు. వారి సమస్యను విన్న ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తప్పకుండా తెలంగాణ ప్రాంత డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్ల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమళ్ళ విజయ ఉమ్మడి జిల్లా డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్ల సంఘం అధ్యక్షులు పిట్టల సంజీవ్, ఎంబడి శంకర్ పాడి విజయపాల్ రెడ్డి దోమల చంద్రమౌళి మాడిశెట్టి వీరన్న శ్రీనివాస్ రెడ్డి మంచి కట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కృషివలుడుని వరించిన అవార్డు



వీణవంక-ఏప్రిల్18 (మనంన్యూస్) : మండలంలోని శ్రీరాములపేట గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి వీరప్రతాప్ అంకితభావంతో గ్రామ అభివృద్ధిలో అత్యంత ప్రతిభ కనబర్చినందుకుగాను మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23 సంవత్సరానికి గాను (సెరిగ్రేషన్‌షెడ్) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థవారు ఎంపిక చేయగా ఇట్టి అవార్డును మంగళవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.వి కర్ణన్ చేతుల మీదుగా వీరప్రతాప్ అవార్డు అందుకున్నారు. ఇప్పటికే మండల,జిల్లా స్థాయిలో శ్రీరాములపేట ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డులు అందుకొని పలు గ్రామపంచాయతీలకు ఆదర్శంగా నిలిచి ప్రగతిపథంలో పయనిస్తుంది.

## నేడు కౌశిక్‌రెడ్డిచే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వీణవంక- ఏప్రిల్ 18 (మనం న్యూస్): మ ండలంలోని ఘన్ముక్ల గ్రామంలో నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి తెలిపారు. రైతులు అందరూ ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను పొందాలని సూచించారు. గ్రామ వార్డు సభ్యులు, రైతుసమన్వ యసమితి సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలిపారు.

## హిమ్మత్‌నగర్ గ్రామ బిజేపి నూతన కమిటీ ఏర్పాటు



వీణవంక- ఏప్రిల్ 18(మనం న్యూస్): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో బిజేపి హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామంలోని 100 బూత్ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా లోనే రాజు, ప్రధాన కార్యదర్శిగా మోర్తాల రఘువరణ్, కార్యవర్గసభ్యులుగా నల్ల కోమల్‌రెడ్డి,బొంతల అమరేందర్, నాగరాజు, వలీ మహ్మద్, కృష్ణారావు, మారం మల్లారెడ్డి, మేక రాకేష్, మహిళప్రముక్‌గా జడల స్వరూప లను ఎన్నుకొని అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలను జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారతీయజనతాపార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే పరమావదిగా పనిచేయనున్నట్లు తమ ఎన్నికకు సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్ ను సందర్శించిన కమీషనర్



వీణవంక-ఏప్రిల్ 18 (మనం న్యూస్) : మండలంలోని పోలీస్‌స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. వివిధ సెక్షన్‌ల కింద నమోదు అయిన కేసుల పురోగతిని సమీక్షించి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఎస్సై శేఖర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం



వీణవంక-ఏప్రిల్ 18(మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గోవిందమాల,హనుమాన్‌మాల దీక్షాదారులకు ఎడ్ల పుల్లారెడ్డి విమల దంపతులు దాతలుగా వ్యవహరించగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు సంతోష్ చార్యులు, నరసింహచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్న అధికారులు



వీణవంక-ఏప్రిల్ 30 (మనం న్యూస్): జిల్లాలో ఉత్తమ బృహత్ పల్లెప్రకృతివనం తీర్చిదిద్దడంలో ఎంతో కృషిచేసినందుకుగాను ఉత్తమ పర్ఫామెన్స్ అవార్డులను మండల ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీఓ ప్రభాకర్, ఏపిఓ స్వామి లకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్.వి కర్ణన్ అవార్డులు అందజేశారు.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

### - ధాన్యం కొనుగోళ్లను ప్రతిరోజు పర్యవేక్షించాలి
### : కరీంనగర్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాసంగి పంట కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 యాసంగి పంట కొనుగోలు పై ఫాక్స్ నోడల్ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 2022-23 సీజన్ యాసంగి పంట కొనుగోళ్ల సందర్భంగా రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నోడల్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని సూచించారు. కేంద్రాలకు ధాన్యంతో వచ్చిన రైతు వివరాలతో పాటు ధాన్యం రకం మొదలైన వివరాలను కూడా ఖచ్చితంగా ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటికే రైతుల నుండి దాన్యం కోనుగోలు చేసి, ఇతర ప్రదేశాల నుండి దాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు రైతుల పేరిట వచ్చే బోగస్ ధాన్యాన్ని నిరోధించాలని, ఎట్టి పరిస్థితుల్లో అటువంటి వాటిని అనుమతించకూడదని ఆదేశించారు. కేంద్రాలకు వచ్చే దాన్యం ఏరోజు కారోజు ఎఫ్.ఎ.క్యూ ప్రమాణాలను పాటించడంతో పాటు ధాన్యాన్ని పట్టించాలని, తాలు ధాన్యం వేరుచేసిన వీడియో, ఫోటోలను తీయాలన్నారు. మిల్లులకు పంపే ముందు ఖచ్చితమైన ఎఫ్.ఎ.క్యూ ప్రమాణాలు పాటించి పంపినట్లయితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని, ఆ దిశగా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తరలించాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే గన్ని సంచులను సరిచూసుకుని బాగున్నవాటికి మాత్రమే



రశీదు ఇవ్వాలని, రాత్రిపూట కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని సీరియల్ నంబర్ ప్రకారం నమోదు చేయాలని శ్యాంప్రసాద్ లాల్ సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యాన్ని సంరక్షించేలా కాపాలాదారున్ని నియమించాలని, ప్రతి కోనుగోలు కేంద్రం 5వేల రూపాయలను చెల్లించి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని తెలిపారు. రైతుల అకౌంట్ వివరాలు నమోదు విషయంలో జాగ్రత వహించాలని, రైతు ఖాతా కాకుండా వారి భార్య పిల్లల అకౌంట్ వివరాలను నమోదు చేసేటప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల, పిఎసిఎస్ సొసైటి సభ్యులు, నోడల్ అధికారులు, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని కలిసిన అంకుషాపూర్ ప్రజా ప్రతినిధులు



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్వహణ కోసం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి ఇతర నాయకులు ఆయనను కలిసి గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్తంభాలు, సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు రేషన్ షాపును కేటాయించాలని కోరగా కౌశిక్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కడిపికొండ తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తిరుపతి రెడ్డి, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రామిరెడ్డి, గోపు ఐలయ్య, బాలకొమురు, తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన కంటి వెలుగు శిబిరం



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సన, డాక్టర్ మౌనిక, హెల్త్ సూపర్వైజర్ కె.స్వరూప, కాప్తో మెట్రిస్ట్ అమరేందర్, డిఈఓ పవన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీముఖ సంధ్యారాణి ఆశా కార్యకర్తలు కోమల, నిర్మల, రమ, సిఏలు పద్మ, శారద, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్‌లో క్విజ్ పోటీలు



మానకొండూరు, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః ఈరోజు నెహ్రూ యువ కేంద్ర, సదాశివపల్లిలోని యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ లో భాగంగా మంగళవారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి, జాతీయ యువజన వాలంటీర్ బుస రాకేష్‌లు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గడ్డి అక్షయ అనే విద్యార్థినికి ప్రథమ బహుమతి, మాడిపెద్ది నందినికి ద్వితీయ బహుమతి, నడెం సాధనకు తతీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ విజయ్‌కుమార్ రెడ్డి



శంకరపట్నం, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః అంధత్వర హిత రాష్ట్రంగా తెలంగాణను రూపొందించేందుకు సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గద్దపాక గ్రామ సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరూ పరీక్షల నిర్వహించుకుని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో తొమ్మిది రోజులపాటు కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వల సర్పంచ్ దాసారపు భద్రయ్య, గ్రామ ఉపసర్పంచ్ జక్కుల రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు భూమా ప్రవీణ్, కంటి వెలుగు వైద్యురాలు కీర్తన, ఏఎన్ఎం సర్వోత్తమ్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ధీమా ప్రమాద బీమా

### ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న రైతు ప్రమాద బీమా పథకం రైతుల కుటుంబాలకు ధీమాగా పరిణమించిందని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని సైదాబాద్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన రైతు కొలుగూరి గోపాల్ భార్య పద్మకు రైతు ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను వారి ఇంటికి వెళ్లి అందించారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతుకు భీమా భరోసా కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతును అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, సబ్సిడీపై విత్తనాలు, రైతుబంధుతో పాటు ప్రమాదవశాత్తు రైతు చనిపోతే ఆ కుటుంబానికి రైతు బీమా అందిస్తున్నది కేవలం కెసిఆర్ ప్రభుత్వమేనన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలను ఏ రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాము, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణీ



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని ముస్లీంలకు రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళ పల్లి రాజేశ్వరరావు, తహసిల్దార్ బండి రాజేశ్వరిలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధ్యాత నిస్తుందన్నారు. అన్ని మతాల ప్రజలు జరుపుకునే పర్వదినాల సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించడం కేవలం తెలంగాణలోనే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిద్ది రాము, పాతకాల రమేష్, రావి కంటి రాజ్ కుమార్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీపై కార్మికులకు అవగాహన కార్యక్రమం



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి పెట్రోల్ బంకుతో పాటు కొత్తపల్లిలోని భారత్ గ్యాస్ గోదాంలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మెన్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పెట్రోల్ పోసే సమయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలు, కస్టమర్లు అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాల్సిన తీరు గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం భారత్ గ్యాస్ గోదాంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు, షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రవీందర్, ఎండి.తాబ్రీజ్, ఎం.శ్రీనివాస్, ఎస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రావుల రాజేందర్‌కి ఘన స్వాగతం పలికిన బిజేపి నేతలు



రామగిరి,ఏప్రిల్ 18 మనం న్యూస్ ః పెద్దపల్లి బిజేపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మొదటి సారిగా రామగిరి మండలానికి విచ్చేసిన రావుల రాజేం దర్‌కి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేసిన బిజేపి నేతలు,వీరితో పాటు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాతంగి రేణుక ఉన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాజేందర్ మాట్లాడుతూ బిజేపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్,బిజేపి ఐటీ సెల్ మంథని నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు,నాయకులు కుంట చక్రి,మెరుగు శ్రీకాంత్,కన్నూరి మోహన్,కన్నూరి ఓదెలు,బనుక సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు భేష్

### బిఆర్ఎస్‌లో చేరిన మమత, హైకోర్టు న్యాయవాది ఝాన్సీ చౌదరి



చిగురుమామిడి ఏప్రిల్18( మనంన్యూస్): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కురాలు తూముల మమత,సీనియర్ నాయకులు నర్సయ్య, హైకోర్ట్ అడ్వకేట్ ఝాన్సీ చౌదరి బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ రాష్టంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృ ద్ధి, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మమత తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదిన అభివృద్ధి చెందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జ్ కర్ర రవీందర్,మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, ఉపసర్పంచ్ తోట సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కైలాసం, ఇందుర్తి రైతు బందు సమితి కన్వీనర్ చింతపూల అంజయ్య, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, చింతపూల శ్యామల, చల్పూరి విష్ణుమాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల మొగిలి, బెజ్జంకి రాంబాబు, అందే పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీపై కార్మికులకు అవగాహన కార్యక్రమం



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి పెట్రోల్ బంకుతో పాటు కొత్తపల్లిలోని భారత్ గ్యాస్ గోదాంలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మెన్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పెట్రోల్ పోసే సమయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలు, కస్టమర్లు అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాల్సిన తీరు గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం భారత్ గ్యాస్ గోదాంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు, షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రవీందర్, ఎండి.తాబ్రీజ్, ఎం. శ్రీనివాస్, ఎస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంధును వెంటనే అమలు చేయాలి

### బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః బిసి బంధు పథకం ప్రవేశపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసిలను ఆర్థికంగా ఆదుకోవాలని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిసి యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్ అధ్యక్షతనజిల్లా కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బంధు మాదిరిగానే, బీసీ బందు పథకాన్ని ప్రవేశపెట్టి బీసీలలో అత్యంత వెనుకబడిన అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొని శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ అల్గాం శ్రీకాంత్ బీసీ సంఘం నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమే అభిమతంగా రంజాన్ వంట సామాగ్రి పంపిణీ

### పేదల ముఖాల్లో పండుగ పూట సంతోషం వెల్లివిరియాలి

### సామాజిక కార్యకర్త ఎండి. ఆమెర్



కరీంనగర్, ఏప్రిల్ 18: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధనికులతో సమానంగా పేదల ముఖాల్లో పండుగ పూట పండుగ సంతోషాలు వెల్లి విరి యాలని ఈ దృఢమైన సంక ల్పంతోనే పేదలకు వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు సామాజిక కార్యకర్త మహమ్మ ద్ అమీర్ మంగళవారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనికులపై పేదలకు హక్కు కల్పించి నటువంటి ఏకైక ధర్మం ఇస్లామని రంజాన్ మాసంలో పేదవాళ్లకు ఆకలి తీర్చడానికి బియ్యం పప్పు నూనెలు పిండి తదితర వంట సామాగ్రిని పంపిణీ చేశామని కొందరికి నగదు తో పాటు దుస్తులను పంపిణీ చేశామని తెలిపారు. ఎవరైతే అల్లాహ్ వారిని వారికి స్వర్గ భోజనాలను అందజేస్తాడని, ఎవరైతే పవిత్ర రంజాన్ మాసంలో పేదవారికి బట్టలు పంపిణీ చేస్తారో అల్లా వారి కోసం స్వర్గ దుస్తులను అందజేస్తారని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పేర్కొన్నారని చెప్పారు. అందుకే పవిత్ర రంజాన్ మాసంలో హైదరాబాద్కు చెందినటువంటి సామాజిక కార్యకర్త అబ్దుల్ రహమాన్ సహకారంతో కరీంనగర్ హైదరాబాదులో 1000 మంది నిరుపేద కుటుంబాలకు రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేసి వారి జీవితాల్లో సుఖ సంతోషాలు వెలివిర్యాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణీ



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని ముస్లీంలకు రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, తహసిల్దార్ బండి రాజేశ్వరిలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధ్యాతనిస్తుందన్నారు. అన్ని మతాల ప్రజలు జరుపుకునే పర్వదినాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించడం కేవలం తెలంగాణలోనే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిద్ది రాము, పాతకాల రమేష్, రావి కంటి రాజ్ కుమార్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం ఒక మహాద్భుతం

### రత్నాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం



రామగిరి,ఏప్రిల్ 18 మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన కంటి వెలుగు ఒక మహాద్భుతం అని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య,జడ్పీటీసీ మ్యాదరబోయిన శారధ కుమార్,వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి భాస్కర్ అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరంను వారు ప్రారంభించారు. దేశంలో ఏ రాష్ట్రం ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించడం లేదన్నారు. ప్రతి ఒక్కరు బాగుండాలి. వారి కంటి చూపు బాగుండాలి అనే ఉద్దేశంతో కేసీఆర్ ఈ పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ శిబిరంను వినియోగించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ వైద్యాధికారి ఎం.విజయకుమార్ ఆధ్వర్యంలో ఆప్తమెట్రిస్ట్ వంశీకృష్ణులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,సెక్రటరీ పెండ్లి రమ్య,వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్,బొంగురాల రవి,ఉడుత శంకర్,పంజా నర్మద,కుంట సదాలక్ష్మి,డాటా ఎంట్రీ ఆపరేటర్ సిద్ధి వెంకటేష్,ఏఎన్ఏం మన్నాల రాణి,వెంకట లక్ష్మి,ఆశ వర్కర్లు ఆంగూరి విజయలక్ష్మి,మేడ స్వరూప,పంజ శాంత, తులసి,గడ్డం సునీత,బిఆర్ఎస్ నాయకులు సందవేన కుమార్,కండె కిష్టయ్య, బెజ్జీల రాములు,పబ్బా రాజమొగిలి,బోగె సతీష్,సల్వాల చింటు,మేడగొండ తిరుపతి,జక్కుల రాజయ్య, ముక్కెర లక్ష్మణ్,వట్టం శ్రీనివాస్,ఎరుకల లింగయ్య, సమ్మెట మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లీంల కళ్లల్లో ఆనందం నింపేందుకే రంజాన్ కానుక

### ప్రజలందరూ ఆనందంగా పండుగలు జరుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి, ఏప్రిల్18(మనం ప్రతినిధి): పేద ముస్లీంల కళ్లల్లో ఆనందం నింపేందుకే రంజాన్ కానుకలను ప్రభుత్వం అందిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ముస్లీం మహిళలకు ముఖ్యమంత్రి రంజాన్ పండుగకు అందించే కానుకను పంపిణీ చేశారు. ముస్లీంలు పండుగలను ఆనందోత్సహాల మధ్య నిర్వహించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముస్లీం కుటుంబాలే కాకుండా క్రైస్తవులు ఇతర కుటుంబాలకు కానుకలను అందిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్క కుటుంబ సభ్యుల ఆనందోత్సహాల మధ్య ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా గడపాలని సీఎం వారి వారి పండుగలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 730కుటుంబాలను గుర్తించి వారికి కానుకలను అదించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుబందు జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

### హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



చిగురుమామిడి, ఏప్రిల్ 18 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేలా కెసిఆర్ అనేక పథకాలకు రూపకల్పన చేశారన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి, షాదీ ముబార్ చెక్కులను పంపిణీ చేయడంతో పాటు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లీం కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా ఫింఛన్, అన్నదాతల కోసం రైతు బంధు. రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంట్ , పేదల కోసం షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఏ ప్రభుత్వం కనీసం ఆలోచన సాగించని విధంగా పేద ప్రజల సంక్షేమం కోసం, ప్రధానంగా పేదింటి ఆడపిల్లల వివాహాల కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఆయా కుటుంబాలకు కెసిఆర్ పెద్దదిక్కుగా మారుతున్నారన్నారు. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కెసిఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. ఆయన నేతృత్వంలో అమలు చేస్తోన్న సంక్షేమ ఫలితాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లోనూ కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే తిరిగి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కెసిఆర్ సహకారంతో రాబోయే కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగం వెంకటరమణారెడ్డి, తహసిల్దార్ ముబీన్ అహ్మద్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీరామోజు రజిత, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, జిల్లా రైతు బంధు సమితి నాయకులు సాంబారు కొమురయ్య, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బగ్గుమన్న విబేదాలు

### సీఎల్పీ నేత బట్టి ముందే బాహాబాహీలకు దిగిన నేతలు

### అనుచరుల మధ్య తోపులాట



పెద్దపల్లి, ఏప్రిల్ 18(మనం ప్రతినిధి): గత కొంత కాలంగా బీసీ వర్గాలు ఆర్గవర్ణాల మధ్య నెవురు కప్పిన నిప్పుల ఉన్న కాంగ్రెస్ వర్గ విభేదాలు బట్టి పాదయాత్రలో బగ్గు మన్నాయి. హాత్‌సేహాత్ జోడో పీపీల్స్ మార్చు పాదయాత్రలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో పెద్దపల్లి మండలం పాలితం వద్ద కాంగ్రెస్ వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్రకు పెద్దపల్లి నియోజకవర్గ సరిహద్దులో స్వాగతం పలికేందుకు నేతలు పోటిపడ్డారు. ఈక్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో ఆగ్రవర్ణ నాయకుడిగా ముద్రపడ్డ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, బీసీ వర్గాలకు చెందిన నాయకుడిగా ఉన్న ఓదెల జెడ్పిటీసీ గంట రాములుయాదవ్‌లు ఒవరికి వారే రెండు గ్రూపులుగా విడిపోయి వారివారి అనుచరగణంతో బట్టికి స్వాగతం పలికేందుకు పోటిపడ్డారు. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి గల్లాలు పట్టుకొని ఆయన ముందే ఘర్షణ పడ్డారు. ఈదంతా బట్టి కళ్లముందే జరుగుతుండడం ఎంతవారించిన ఎవరు వినకపోవడంతో పోలీసులు, బట్టి అంగరక్షకులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను దూరంగా నెట్టివేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.



## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు పంపిణీ

### ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సుల్తానాబాద్,ఏప్రిల్ 18 మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలకు ఎప్పుడు అండగా నిలు స్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జవహర్‌నగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పెగడ చందు ప్ర మాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి పార్టీ సభ్యత్వ ప్ర మాద భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన చెక్కును మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు స్వయంగా బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి 2,00,000 (రెండు లక్షల రూపాయలు) చెక్కును వారి తల్లిదండ్రులకు పెగడ ఐలయ్య శారధలతో పాటు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసే ప్రమావశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎదిగిన కొడుకును కోల్పోవడంతో వారి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో పార్టీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రెండు లక్షల రూపాయలను అందించడం జరుగుతుందని అన్నారు. పార్టీ ఎప్పుడు కార్యక ర్తలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్‌రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత-రమేష్‌గౌడ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత-కృష్ణ, పట్టణాధ్యక్షులు పారుపల్లి గుణపతి,తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్,కన్వీనర్ శ్రీని వాస్‌రెడ్డి ,పట్టణ యూత్ అధ్యక్షుడు వహీద్,ఏఎంసి డైరెక్టర్ బోయిని ముత్యాలు,అక్బర్, సతీష్, మొయిస్, సమీర్, ప్రశాంత్,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.